RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి171 పేజీలు 04 ఆదివారం07 డిసెంబర్ 2025

## అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నరేవంత్ రెడ్డి



మన సాక్షి గొంతుక డెస్క్ విజయోత్సవాల పేరిట ప్రభుత్వ ధనం దుబారా చేస్తూ.. చేసింది లేక, చెప్పుకునేది లేక గప్పాలు కొట్టిండని విమర్శించారు. గ్లోబల్ సమ్మిట్ అంటూ, విజన్ 2047 అంటూ అరచేతిలో వైకుంఠం చూపిస్తున్న రేవంత్ రెడ్డి , ముందు రైతులకు యూరియా సరఫరా చేయడంపై దృష్టి సారించాలని సూచించారు.వ్యవసాయ ప్రణాళికను గాలికి వదలి రైతులు, మహిళలు, వృద్దులు అందర్నీ యూరియా కోసం గంటల కొద్దీ క్యూ లైన్లలో నిలబెడే పరిస్థితి తెచ్చావని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. మీ దుర్మార్గ పాలన రైతుల పాలిట శాపంగా మారిందని విమర్శించారు

## హెూంగార్డ్స్ సేవలు మరువలేం...

మన సాక్షి గొంతుక డెస్క్ హెూంగార్డ్స్ సిబ్బంది పోలీస్ శాఖకు అందిస్తున్న సేవలు అభినందనీయమని, మీ సేవలనువరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మరువమని అన్నారు. హెూంగార్డ్స్ సిబ్బంది పోలీస్ శాఖకు అందిస్తున్న సేవలకు తగ్గట్లుగానే హెూంగార్డ్స్ సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చొరవ చూపిస్తోందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో హెూంగార్డ్స్ సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలను అమలు చేయబడుతున్నాయని తెలిపారు.






## కేసీఆర్‌కు ఛాన్స్ ఇస్తే ముంచే రోజులే గతి

మన సాక్షి గొంతుక డెస్క్ మంచి రోజులు వస్తాయని కేసీఆర్ కలలు కంటున్నారని, అదెప్పటికీ జరగదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అయినా మరోసారి కేసీఆర్‌కు ఛాన్స్ ఇస్తే రాష్ట్రానికి వచ్చేది మంచి రోజులు కాదని, ముంచే రోజులేనంటూ రేవంత్ ఎద్దేవా చేశారు.తమ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి పాలన సాగుతోందని, బీఆర్ఎస్ హయాంలో అంతా సంక్షోభమేనంటూ చురకలంటించారు

## రూ.5వేలకె ఈ-సైకిళ్లు

మన సాక్షి గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో 'స్వఛారేద్ర', 'స్వరా?ంధ్ర' పథకాల క్రింద 5వేల ఇ-సైకిళ్లను మొదటి విడతగా అందుబాటులోకి తెస్తున్నారు.సైకిళ్ల ధర రూ.23,999 కాగా, రూ.5,000 ముందుగా చెల్లించగానే మిగతా మొత్తం బ్యాంక్ లోన్ ద్వారా సులభంగా చెల్లించవచ్చు. సైకిల్ ఉపయోగించడం ద్వారా పెట్రోల్ ఖర్చు తగ్గిపోతుంది, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుంది మరియు వాయు, శబ్ద కాలుష్యం కూడా తగ్గుతుంది.



## గుమ్మడి నర్సయ్య గొప్ప వ్యక్తి



మన సాక్షి గొంతుక డెస్క్ గుమ్మడి నర్సయ్య తెలంగాణ వ్యక్తి కావడం గర్వించదగ్గ విషయంఅని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. ఈ సినిమాను సురేష్ రెడ్డి ఐదు భాషల్లో నిర్మించడం గొప్ప విషయం అన్నారు. కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ ఈ సినిమా చేసేందుకు ముందుకు రావడంతో సినిమాకు ఎంతో పేరు వచ్చిందన్నారు.

## పేదలకు ఇళ్లు ఇవ్వని కేసీఆర్


మన సాక్షి గొంతుక డెస్క్ నిజాం రజాకార్లను తరిమికొట్టిన ప్రాంతం నల్లగొండ ప్రాంతం అని అన్నారు. నల్లగొండ గాలికి, నీటికి పోరాట పటిమ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఓటు అనే ఆయుధంతో గడీలను బద్దలు కొట్టారని కొనియాడారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయింది. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి ముందుకు వెళుతున్నామని అన్నారు. కొత్త రేషన్ కార్డులతో పేదలు ఆత్మగౌరవంతో బతికేలా చేశామని తెలిపారు. తెలంగాణలో తప్ప దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా పేదలకు రేషన్ దుకాణం ద్వారా సన్నబియ్యం ఇవ్వడం లేదని చెప్పారు.ప్రధాని నరేంద్ర మోడీ సొంత రాష్ట్రమైనా గుజరాత్‌లో కూడా సన్నబియ్యం ఇవ్వడం లేదని గుర్తుచేశారు. దేవరకొండ నుంచి మీద నుంచి బీఆర్ఎస్‌కు సవాల్ విసిరారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మీరిచ్చారో.. ఇందిరమ్మ ఇండ్లు మేమిచ్చామో గ్రామాల్లోకి వెళ్లి తేల్చుకుందామని సవాల్ చేశారు. పదేళ్లు అవకాశం ఇస్తే.. రాష్ట్రాన్ని నిలువునా దోచుకున్నారని మండిపడ్డారు. అందుకే అంతా ఏకతాటిమీదకు వచ్చి తెలంగాణ ప్రజలను పట్టిపీడించిన నాయకులను ఓడించామని తెలిపారు



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి
### సందర్భంగా నివాళులర్పించిన జి విజయకుమార్...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక డిసెంబర్ 6 హైదరాబాద్ ప్రపంచ మేధావి,దళితుల ఆశాజ్యోతి,ఈ యుగం సూర్యుడు ,దళిత జాతి వైతాళికుడు,విజ్ఞాన గని,విశ్వ విజేత,డా! బి. ఆర్ అంబేద్కర్వర్ధంతి లసందర్భంగా నివాళులు అర్పించిన కేటీఆర్ యువసేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర బీసీ కార్యదర్శి జి విజయకుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రాణం పోయే వరకు మన కోసం మన పిల్లల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి మనకోసమే ఆలోచించి ప్రాణమిడిచిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరూ మహానుభావుడికి ఘన నివాళులు అర్పించాలి అని ఆయన అన్నారు. ఇప్పటికి ఆయన మర్చిపోకుండా ఘన నివాళు లర్పిస్తున్నామంటే మనకి ఎంత త్యాగం చేశారో అర్థం అవుతుంది . ఆయన చనిపోలేదు కొన్ని కోట్ల హృదయాల్లో నిలిచిపోయారు ఆ మహానుభావుడు ప్రతి మెతుకులోను బాబా అంబేద్కర్ కనబడుతున్నారు.మనకి ఇప్పటికైనా మేలుకుందాం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలు కన్నా రాజ్యాధికారం సాధిద్దాం ఇవే మా ఘన నివాళులు అని ఆయన అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏమిచ్చి రుణం తీర్చుకోవాలి అయ్యా నీకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమయ్యా నీకు జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జోహార్ జోహార్ వర్ధిల్లాలి బాబా అంబేద్కర్ ఆలోచన విధానం వర్ధిల్లాలి వర్ధిల్లాలి అని జి విజయకుమార్ అన్నారు



## కిషన్ రెడ్డిని కలిసిన కొమురవెల్లి
### బీజేపీ అధ్యక్షురాలు బూరుగోజు స్వరూప

జాతరలో మెరుగైన మొబైల్ కమ్యూనికేషన్ కి, కొమురవెల్లి రైల్వే స్టేషన్ పనులు త్వరగా పూర్తి కావాలని ఆదేశాలు జారీ చేసిన కిషన్ రెడ్డి మన సాక్షి గొంతుక, కొమురవెల్లి (07 డిసెంబర్ 2025): కేంద్ర బొగ్గు గనుల శాఖ కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డిని హైదరాబాద్ వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి స్థానిక సంస్థల గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డ్ మెంబర్ల ఎన్నికల అభ్యర్థుల విషధికరించి సంక్రాంతికి నూతనంగా ప్రారంభోత్సవం కానున్న శ్రీ కొమురవెల్లి మల్లికార్జున రైల్వే స్టేషన్ పనులను వివరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేయడం జరిగింది. కొమురవెల్లి జాతర సమయంలో మూడు నెలల పాటు స్థానిక వర్తక వ్యాపార వర్గాలు, వివిధ ప్రాంతాల నుండి దర్శనార్థం వస్తున్న మల్లన్న భక్తులు మొబైల్ కమ్యూనికేషన్ వ్యవస్థ వలన ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను వివరించగా మొబైల్ ఆపరేటర్లకు మెరుగైన కమ్యూనికేషన్ కొమురవెల్లి లో ఉండేలా ఆపరేటర్లకు ఆదేశాలు జారీచేసి మొదటి వారం జాతర సమయానికి మెరుగైన కమ్యూనికేషన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి కొమురవెల్లి మండల అధ్యక్షులు బూర్గోజు స్వరూప, మండల ప్రధాన కార్యదర్శి ఎక్కల్ దేవి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎక్కల్ దేవి మధు, బూర్గోజు నాగరాజు, పాశం భరత్, తదితరులు పాల్గొన్నారు.



## పలు పార్టీల నుంచి బిజెపి లోకి బారి చేరికలు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక డిసెంబర్ 6 హైదరాబాద్ కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ నుండి పలు పార్టీలకు చెందిన మహిళ కార్యకర్తలు బిజెపిలోకి కేంసారం రూప ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నారు. వడ్డేపల్లి రాజు వారిని బిజెపి కండువా కప్పి భారతీయ జనతా పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన కేంసారం స్వప్న ముఖేష్ నెమలి అరుణ బంటి శ్రీరామ్ గీత బాణాపురం ప్రేమలత మనపాటి లక్ష్మి సునీత తేజ్ పాల్ వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బిజెపి సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలనగర్ బిజెపి మహిళా మోర్చా నాయకులతోపాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు




జగిత్యాల జిల్లా డిసెంబర్ 06 మన సాక్షి గొంతుక న్యూస్ ( గంగాధర మధుసూదన్ ) గొల్లపెల్లి మండల కేంద్రంలో శనివారం విశ్వ మేధావి భారత రత్న డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్బంగా లో గొల్లపెల్లి మండల కేంద్రం లో సామాజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహా నికి పువ్వులు వేసి నివాళీలు అర్పించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగా, దళితుల బహుజనుల హక్కుల కోసం పోరాడిన నాయకుడిగా, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచారు. 1990 లో భారత రత్న పురస్కారం అందుకున్నారు.ఈ కార్యక్రమంలో చిర్ర దిలీప్ న్యాయవాది, జేరిపోతుల నరేష్, కోమల్ల జలంధర్,ఎనగందుల సురేష్,వేల్పుల రాజేష్, ముప్పాల మహిపాల్, గొల్లపల్లి వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ.టి.డి.ఎ. పల్స్ యాప్ ద్వారా విద్యార్థులకు అందించే పౌష్టిక ఆహారంపై పర్యవేక్షణ



ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిరియల్ : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐ.టి.డి.ఎ.) పరిధిలో గల 4 జిల్లాలు ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ లలోని గిరిజన పాఠశాలలలు/ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహారంపై ఐ.టి.డి.ఎ. పల్స్ యాప్ ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు కామన్ డైట్ మెనూ సక్రమంగా అమలు చేయడానికి యాప్ ను ప్రారంభించడం చేయడం జరిగిందని, ఈ యాప్ ద్వారా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు/ వసతి గృహ సంక్షేమ అధికారులు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం ఫోటోలు యాప్ లో అప్ లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు యాప్ ను ఉపయోగించి ఫొటోస్ అప్లోడ్ చేస్తున్నారని, ఈ ఫోటోలు, వివరాలను నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.ఇప్పటి వరకు యాప్ ను ఉపయోగించి ఫొటోస్ అప్లోడ్ చేస్తున్నారని, ఈ ఫోటోలు, వివరాలను నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ యాప్ లో ఏవైనా సమస్యలు ఉన్నచో ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందని, ఆహారంలో నాణ్యత, పరిశుభ్రతను నిర్ధారించడానికి ఫోటోలను అప్లోడ్ చేసిన తర్వాత రోజు వారీగా ప్రాజెక్టు అధికారి పేషి స్వయంగా పర్యవేక్షిస్తుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు/ వసతి గృహ సంక్షేమ అధికారులు "ఎ.ఐ." ద్వారా అప్లోడ్ చేసిన ఆహార పదార్థాలు, నాణ్యతను పర్యవేక్షించడం జరుగుతుందని, వచ్చే విద్యా సంవత్సరం నుండి పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.




## స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ వేడి

జగిత్యాల జిల్లా డిసెంబర్ 06 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్) గొల్లపెల్లి మండలం లోస్థానిక సంస్థల ఎన్నికల సర్పంచ్, వార్డు మెంబర్ ల నామినేషన్ల పర్వం ముగిసింది. ఇక గ్రామాల్లో అభ్యర్థుల ప్రచారం ఊపందుకుంది. దీంతో గొల్లపెల్లి మండలంలోని 27 గ్రామపంచాయతీల్లో ఒక్కసారిగా స్థానిక సంస్థల ఎన్నికల రాజకీయ వేడి రగులుకుంది. ముఖ్యంగా నామినేషన్ వేసిన కొందరు సర్పంచ్ అభ్యర్థులు డైలమాలో పడినట్టు తెలుస్తోంది. అయితే ఎలక్షన్ ల్లో ఖర్చు చేద్దామా..? వద్దా..? చేస్తే గెలుస్తామా..? లేదా..? పోటీలో ఉందామా..? వద్దా..? అని ఆలోచనలో పడినట్లు తెలుస్తోంది. గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉంది, ఓటర్లు తమకు అనుకూలంగా ఉన్నారా..? లేదా..? అని అంతర్మథనం చెందున్నారట. అయితే పోటీలో ఉన్న మరికొందరు అభ్యర్థులు అయితే... తమకు పోటీ ఉంటే ఓడిపోతామని ఓట్లు డైవర్ట్ అవుతాయేమోనని పోటీలో అభ్యర్థులకు గాలాలు వేస్తూ విత్ డ్రా కొరకు బుజ్జగించే పనిలో పడినట్టు తెలుస్తోంది.దీంతో గ్రామాల్లో అభ్యర్థులు ఎవరికి వారె తమకు పడే ఓట్లు ఎన్ని..? పడని ఓట్లు ఎన్ని..? అని లెక్కలు వేసుకుంటున్నారు. తమకు అనుకూలంగా ఓటర్లు ఉన్నారా..? లేదా..? అని సర్వేలు కూడా చేయించుకుంటున్నారు. ఒక వేళ పోటీలో ఎంత ఖర్చు చేయాలి..? చేస్తే గెలుస్తామా..? లేదా..? అని ఆలోచనలో పడినట్టు తెలుస్తోంది. మరికొందరు అభ్యర్థులు ఎవరికి వారే గెలుపు ధీమాగా ముందుకు వెళుతున్నారు. దీంతో గ్రామాల్లో స్థానిక పోరుతో వేడి రాజకీయం మొదలైంది. ముఖ్యంగా ఏ అభ్యర్థి గెలుపులో నైనా యువత పాత్రే కీలకం కానున్నట్లు తెలుస్తోంది. గ్రామ భవిష్యత్తు కూడా యువత చేతిలో ఉందని స్థానిక ఓటర్లు చర్చించుకుంటున్నారు. మరోపక్క గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థుల గెలుపు పై రోజురోజుకి గ్రామ వాతావరణం మారుతుంది. దీంతో గ్రామాల్లో ఓటర్ల నాడి అంతు చిక్కడం లేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లా: భారతదేశానికి మహోన్నతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా సహకార అధికారి హనుమంత రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఇతర అధికారులతో కలిసి హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన భారత దేశానికి రాజ్యాంగం అందించారని, మొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా విశిష్ట సేవలు అందించారని తెలిపారు. సంఘసంస్కర్తగా అంటరానితనాన్ని రూపుమాపేందుకు కృషి చేశారని, న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా నిన్ను పదవులను దేశానికి సేవలు అందించారని తెలిపారు. దేశానికి విశేష సేవలు అందించినందుకు అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న తో గౌరవించడం జరిగిందని, దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. లిఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# హైదరాబాదులో 6 వేల మంది పోలీసులతో ఆపరేషన్ కవచ్...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక డిసెంబర్ 6 హైదరాబాద్ శాంతి భద్రతల పరిరక్షణ కోసం కమిషనర్ ఆఫ్ పోలీస్ సజ్జనార్ నేతృత్వంలో ఆపరేషన్ కవచ్ పేరుతో నగరం మొత్తం భారీ ఎత్తున నాకాబంది జరిగింది. సుమారు 6 వేల మంది పోలీసులు లా అండ్ ఆర్డర్ ట్రాఫిక్ టాస్క్ ఫోర్స్ క్రైమ్ బృందాలు 150 కీలక ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. అనుమానం వచ్చిన వారిని పోలీస్ స్టేషన్లకు తరలించి వివరాలు సేకరించారు. బాలానగర్ జీడిమెట్ల ఎల్బీనగర్ బోయిన్ పల్లి ఉప్పల్ నాగోల్ మరియు వివిధ ప్రాంతాలలో ఆపరేషన్ కవచ్ జరిగింది. సిపి సజ్జనార్ స్వయంగా ఈ ఆపరేషన్ ను పర్యవేక్షించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ అనుమాదస్పద వ్యక్తుల కదలికలపై ఏమాత్రం అనుమానం కలిగిన డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఆయన నగర ప్రజలకు సూచించారు.



# ఈ గట్టునుంటావా ... ఆ గట్టునుంటావా....

పెద్దపులి నాగారంలో వేడెక్కిన రాజకీయం ( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 06:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... రోజురోజుకు వేడెక్కుతున్న రాజకీయం... పోటాపోటీన ప్రచారాలు... బిజెపి పార్టీ తరపున కుండే కుమార్ బరిలో ఉండగా.. కాంగ్రెస్ పార్టీ తరపున కుండే ఈశ్వరయ్య, టిఆర్ఎస్ పార్టీ తరపున బండారి లింగం ముదిరాజ్, స్వతంత్ర అభ్యర్థులుగా.. పాతర్ల సత్యనారాయణ, పల్నాటి యాదయ్య నేత, పల్నాటి అశోక్ నేత, సర్పంచ్ బరిలో ఉన్నారు... గ్రామంలో హామీల వర్షం కురిపిస్తున్న నాయకులు... గ్రామం లో మొత్తం ఒక పండుగ వాతావరణం నెలకొంది.. మహేశ్వరం నియోజకవర్గం లో మూడో విడత రావడంతో.. నాయకులు.. ఆలోచించి అడుగులు వేయడం జరుగుతుంది ప్రచారంలో భాగంగా సోషల్ మీడియాను వాడుకుంటున్న నాయకులు.. వార్డు మెంబర్లు సైతం.. పెద్ద ఎత్తున హామీలు వార్డు సభ్యులకు ఇవ్వడం జరుగుతుంది డిసెంబర్ 17వ తారీఖున జరిగే పోలింగ్లో మరి విజేతగా ఎవరు ఉండబోతారు అని ఆసక్తికరంగా గ్రామ ప్రజలు వేచి చూడడం జరుగుతుంది.. ఈ విషయం అలా ఉండగా.. ప్రజలు మాత్రం.. అభివృద్ధి ఎవరైతే చేస్తారో.. ప్రజల సమస్యలు.. తీర్చే వ్యక్తి గ్రామంలో ఎప్పుడు అందుబాటులో ఉండే వ్యక్తి కావాలని అలాంటి వారికే ఓటు వేస్తామని స్పష్టంగా ఉన్నట్లు అర్థమవుతుంది ఇప్పటివరకు 9 మంది సర్పంచులు మాజీలుగా మిగిలిపోవడం జరిగింది..10వ సర్పంచ్ గా వస్తారో అని వేచి చూస్తున్నా గ్రామ ప్రజలు




# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం...

అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మంగళపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో... మన సాక్షి గొంతుక /తోరూర్ డిసెంబర్ 6. తొర్రూర్ డివిజన్ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని అంబేద్కర్ వాదులు, దళిత సంఘ నాయకులు, ప్రముఖులు, స్వఛరేద సంస్థలు, స్థానిక అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మంగళ పెల్లి సుధాకర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ వాదులు మాట్లాడుతూ.. అంబేద్కర్ అవమానాలను అక్షరలుగా చేసి వేల ఏళ్ల బానిసత్వపు వెన్ను విరిచి బడుగుల బతుకులకు పునర్జీవం పోసి, స్వేచ్ఛాయుత జీవితాల ఫలాలను బడుగులకు అందించి త్యాగాల పునాది నీ వేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో దళిత సంఘల నాయకులు అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయిశెట్టి వెంకన్న, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు యాకేందర్, మంగళపెల్లి ఆశయ్య, మాదిగ జేఏ సీ నాయకులు రాయిశెట్టి ఉపేందర్,మంగళపెల్లి నాగరాజ్ బేడబుడగ సంఘం నాయకులు సాంబ, మంగళపెల్లి యాకయ్య ,మంగళపెల్లి మధు, మంగళపెల్లి శ్రీకాంత్,మంగళపెల్లి త్యాగరాజ్,మంగళపెల్లి ప్రతాప్ తదితరులు పాల్గోనడం జరిగింది.



# కొమురవెల్లి దేవాలయాన్ని సందర్శించిన సిద్దిపేట జిల్లా కలెక్టర్

మన సాక్షి గొంతుక, కొమురవెల్లి: సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి కల్యాణమహోత్సవం 14 డిసెంబర్ 2025 రోజున జరుగు కళ్యాణానికి సంబంధించిన పనులను, 50 గదుల సత్రం నిర్మాణము పనులు, అయినాపూర్ రోడ్డు నుండి చేర్యాల బైపాస్ రోడ్డు పనులను సిద్దిపేట జిల్లా కలెక్టర్ పరిశీలించి దేవాలయ కార్యనిర్వహణాధికారి కి కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, పంచాయతీరాజ్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, దేవాలయ అధికారులు, పోలీస్ శాఖ, జిల్లాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# గ్రామానికి సేవ చేస్తాఆశీర్వదించండి

ఒక్క అవకాశం ఇవ్వండిఅభివృద్ధిలో మార్పు తీసుకొద్దాం...జగిత్యాల జిల్లా డిసెంబర్ 06 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్) గొల్లపెల్లి మండలం దమ్మన్నపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా సర్పంచ్ ఎన్నికలలో బరిలో బోలిశెట్టి నరేష్ ఉన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థిగా నిలబడిన బోలిశెట్టి నరేష్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, స్థానికంగా ఉండి గ్రామ సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తిగా నన్ను ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి ముందుండి నడిపిస్తానని హామీ ఇచ్చారు. గ్రామం అభివృద్ది చెందినప్పుడే జిల్లాలు, రాష్ట్ర, దేశం అభివృద్ధి చెందినట్టు అని గ్రామస్థాయి నుండి అభివృద్ధి నడిపించాల్సిన బాధ్యత సర్పంచ్ పై ఉంటుందని ఆ బాధ్యతను తనకు ఓటు వేసి ప్రజలు గెలిపిస్తే తాను తీసుకొని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న అందరికీ తమ్మునిగా రాజేష్ అని పిలిస్తే పలుకుతానాన్ని సమస్య ఏదైనా పరిష్కారానికి మార్గం చూపే వ్యక్తిగా నడుచుకుంటానని, ముఖ్యంగా ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా చూస్తానని ఈ సందరరేగా అన్నారు. దమ్మన్నపేట గ్రామ ప్రజలు ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించి నమ్మకంతో తనకు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు.



# పాలేరు డివిజన్ ప్రైవేట్ పాఠశాలల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక కార్యదర్శిగా బానోత్ శ్రీనివాస్



తిరుమలాయపాలెం డిసెంబర్ 06 //మన సాక్షి గొంతుక//ఖమ్మం: నగరం లోని ది మెరిట్ స్కూల్లో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ పాలేరు డివిజన్ ప్రైవేట్ పాఠశాలల మేనేజ్మెంట్ కమిటీని డిసెంబర్ 5 శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది పాలేరు డివిజన్ అధ్యక్షులుగా లిటిల్ ఇండియన్ స్కూల్ ముదిగొండకు చెందిన పి. శివకృష?ను ఎన్నుకోగా కార్యదర్శిగా శ్రీ సరస్వతి విద్యాలయం దమ్మాయిగూడెంకు చెందిన బానోత్ శ్రీనివాస్ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు కోశాధికారిగా ప్రగతి స్కూల్ కూసుమంచికి చెందిన కె. సీతారాములను ఎన్నుకున్నారు పాలేరు డివిజన్కు చెందిన ప్రైవేట్ పాఠశాలల మేనేజ్మెంట్ సభ్యులంతా కలిసి ఈ నిర?యాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు జి. కాంతారావు, కోశాధికారి వై. నాసరయ్య పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు కొత్తగా ఎన్నికైన పాలేరు డివిజన్ కమిటీ విద్యా ప్రమాణాలు మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు నాయకులు తెలిపారు ప్రైవేట్ పాఠశాలల సమస్యలను పరిష్కరించేందుకు సమన్వయంతో పనిచేస్తామని నూతన కమిటీ పేర్కొంది విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా నాణ్యమైన విద్య, పారదర్శక నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు డివిజన్ అభివృద్ధి కోసం అన్ని పాఠశాలలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ముందుకు సాగుతామని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం వారు తెలిపారు



# 42 % బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసింది.

జగిత్యాల జిల్లా డిసెంబర్ 06 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్) గొల్లపెల్లి మండల అధ్యక్షులు బల భక్తుల కిషన్ గొల్లపెల్లి పట్టణ గాయత్రీ మాత విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పోలుకల రాజగణేశ్ ఆద్వర్యంలో 42 % బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం మోసం చేయడంపై ఒంటిపై పెట్రోల్ పోసుకొని అమరుడైన మన విశ్వకర్మ ముద్దుబిడ్డ సాయి ఈశ్వరచారి ఆత్మబలిదానమునకు నిరసనగా శనివారం దుకాణాలు సంపూర?ంగా బందు ప్రకటించడమైనది. విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ బంధువులందరూ తమ దుకాణములు మూసివేసి శాంతియుత నిరసన గా కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించబడును. ఈ కార్యక్రమంలో పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి దేవరకొండ కరా?కర్ ఉపాధ్యక్షులు లక్ష్మణ చారి గౌరవాధ్యక్షులు శ్రీ కోటి భూమయ్య వెంకటస్వామి సజ్జనపు రవి నీలకంఠం నిరంజన్ మండలోజి శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది





# ఘనంగా అన్నప్రాసన వేడుక

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ బోనకల్ మండలం బోనకల్ ఎస్సీ కాలనీకి చెందిన దాసరి ఏసురత్నం రంగమ్మల మనుమడు గుండ్ల అభిలాష్ పూజిత దంపతుల కుమార్తె- కుమారుడునకు అన్నప్రాసన వేడుక ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకకు మాజీ జెడ్పిటిసి బానోతు కొండ జ్యోతి దంపతులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనమామలు దాసరి అశోక్ కిషోర్ నాగరాజు దంపతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తేల్లూరి రమేష్,అచ్యుత్ పవన్,తోటపల్లి జయరాజు, నారపోగు వినోద్,అన్నెపాక ప్రసాద్,అంతోటి రామకృష?, ముత్తారపు నాగరాజు, తోటపల్లి గోపాలరావు బంధువులు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులు భగవంతునితో సమానం

జిల్లా అదనపు న్యాయవాది జి ప్రవీణ్ కుమార్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం భవిత కేంద్రంలో మండల విద్యాధికారి హీర్య నాయక్ అధ్యక్షతన ప్రపంచ వికలాంగుల దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు న్యాయమూర్తి జి ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం నేను అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ దివ్యాంగ పిల్లలకు సంబంధించి 2016 చట్టం ప్రకారం లీగల్ సెల్ కూడా సపోర్ట్ చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ అందిస్తున్నటువంటి దివ్యాంగులకు సంబంధించిన పథకాలను వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.దివ్యాంగులు భగవంతునితో సమానమని తెలిపారు. సంకల్ప ఎన్జీవో వ్యవస్థాపకురాలు రోజి మాట్లాడుతూ ఇలాంటి పిల్లలు ఉన్నటువంటి కుటుంబాలు లక్ష్మీదేవితో సమానమని తెలిపారు అనధికారికంగా మా ఎన్జీవో తరఫున భవిత కేంద్రానికి ఎటువంటి సహాయం అయినా చేయడానికి ముందుంటామని తెలిపారు. జిల్లా కమ్యూనిటీ మొబిలైజర్ ఆఫీసర్ బత్తిని వెంకటేశ మాట్లాడుతూ ప్రభుత్వం భవిత కేంద్రాల్లో అన్ని రకాల వసతులతో దివ్యాంగులకు విద్యను అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వము దివ్యాంగుల కోసం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి వారి అభివృద్ధికి తోడ్పడుతుందని ఈ సందరరేగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఆటల పోటీలు పెట్టడం జరిగింది . అందులో గెలిచినటువంటి వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటమ్మ ,మండల పిఆర్టియు అధ్యక్షులు డాక్టర్ పరకాల పరమేష్, ఇబ్రహీంపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముద్దం వెంకటేశం యాదవ్, ప్రత్యేక ఉపాధ్యాయులు ఐ ఈ ఆర్ పి రమేష్, దీప్తి ఎంఆర్సి సిబ్బంది శేష సంపత్ అశోక్ అమీనా భవిత కేంద్ర ఆయా యూసుఫ్బి విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఏఐ రోబోటిక్స్ ఎక్స్పో 2025ను ఘనంగా ప్రారంభించిన సీఐ రమేష్

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర పట్టణం నందు సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ లో ఏఐ రోబోటిక్స్ ఎక్స్పో 2025 ను ఘనంగా ప్రారంభించిన మధిర సీఐ రమేష్.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సిఐ రమేష్ ముందుగా రిబ్బన్ కట్ చేసి సైన్స్ ఎక్స్ ఫోన్ ను ప్రారంభించారు.తర్వాత ఏఐ రోబోటిక్స్ జీవితాన్ని సురక్షితంగా వేగంగా సౌకర్యవంతంగా మరియు మెరుగైన నాణ్యతతో మార్చుతున్న శక్తివంతమైన టెక్నాలజీ అని కొనియాడారు. పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ మేరీ థామస్ మాట్లాడుతూ ఈ ఏఐ రోబోటిక్స్ ఆరోగ్య విద్యారంగంలో పారిశ్రామిక రంగంలో చాలామార్పులు తీసుకొస్తున్నాయని చెప్పడం జరిగింది.పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ఆన్ బేబీ మాట్లాడుతూ ఏ రోబోటిక్స్ లో ఉద్యోగ అవకాశాలు భవిష్యత్తులో రోబోటిక్స్ వల్ల వచ్చే మార్పులు గురించి చెప్పారు. తరువాత విద్యార్థులచే తయారు చేయబడిన రోబో ద్వారా ముఖ్య అతిథులకు పుష్ప గుచ్ఛాన్ని అందజేయడం జరిగింది. తర్వాత డ్రోన్ల సహాయంతో పుష్పాలను చల్లటం జరిగింది.

# సమ్మక్క సరళమ్మ గద్దెల పునర్నిర్మాణ అభివృద్ధి పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్ .





పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణం . మన సాక్షి గొంతుకరామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ శనివారం సమ్మక్క%--%సారలమ్మ గద్దెల వద్ద జరుగుతున్న పునర్నిర్మాణ, అభివృద్ధి పనులను స్వయంగా పర్యవేక్షించారు. ప్రాంతీయ భక్తుల మతభావాలను గౌరవిస్తూ, భవిష్యత్ తరాలకు చారిత్రక స్పర్శను అందించేలా ఈ పునర్నిర్మాణ పనులు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టబడ్డాయి.సందర్భంగా ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుత"సమ్మక్క%--%సారలమ్మ గద్దెలు మన ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక హృదయాన్ని ప్రతిబింబించే పవిత్ర స్థలం. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు దర్శనార్థం రానున్న దృష్ట్యా, వారి ప్రయాణం, దర్శనం, వసతి, పారిశుధ్యం వంటి అంశాలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన ప్రణాళికతో అభివృద్ధి పనులు చేపట్టింది. ఈ పనులందరూ అత్యుత్తమ నాణ్యతతో ఉండాలి%ాా% ఎక్కడా రాజీ ఉండకూడదు" అని పేర్కొన్నారు.శాసనసభ్యులు ప్రత్యేకంగా గద్దె ప్రాంగణ విస్తరణ, ప్రధాన మార్గాల పునర్వ్యవస్థీకరణ, కాలినడక మార్గాల అభివృద్ధి, వెల్లువలు ఎదుర్కోడంలో రక్షణ చర్యలు, పారిశుధ్య నిర్వహణ, ప్రకాశవ్యవస్థ ఆధునీకరణ అంశాలపై అధికారులను ప్రత్యేకంగా దృష్టిసారించాలని కోరారు. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సీసీ కెమెరాల వ్యవస్థను విస్తరించడం, అత్యవసర సేవలు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్, డ్రింకింగ్ వాటర్ సదుపాయాలను కూడా సమగ్రంగా పూర్తిచేయాలని సూచించారు.స్థానిక ప్రజలతో ముఖాముఖి %--% సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యేపర్యటనలో భాగంగా ఎమ్మెల్యే స్థానిక భక్తులు, గ్రామ పెద్దలు, దేవస్థానం కమిటీ సభ్యులతో సమావేశమై వారి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు.వారు వ్యక్తపరిచిన చిన్నచిన్న సమస్యలను అక్కడికక్కడే అధికారుల దృష్టికి తీసుకొచ్చి వెంటనే పరిష్కరించాలంటూ ఆదేశాలు ఇచ్చారు."ప్రజల అభిప్రాయమే అభివృద్ధికి మార్గదర్శకం" అని ఎమ్మెల్యే తెలిపారు.అభివృద్ధి పనులపై కఠిన సమీక్షపనుల నాణ్యతపై రాజీ లేనట్టు అధికారులు స్పష్టమైన సూచనలునిర్దేశిత గడువులో పనులు పూర్తి చేసేలా కఠిన టైమ్‌లైన్‌భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ప్రణాళిక రూపొందించాలని ఆదేశాలుపర్యావరణ హిత చర్యలకు ప్రాధాన్యతగద్దెల చారిత్రక విలువను కాపాడుతూ ఆధునిక సదుపాయాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ సంకల్పంరామగుండం నియోజకవర్గ అభివృద్ధి నా ఏకైక లక్ష్యం. ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలను కాపాడుతూ గద్దెలను మరింత మహిమోగ్రంగా తీర్చిదిద్దుతాం. ప్రజల ఆశల మేరకు, ప్రభుత్వం మద్దతుతో అన్ని పనులు పూర్తి చేస్తాం" అని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు.ఎమ్మెల్యే పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# లెదర్ పార్క్ నిర్మాణానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవ చూపాలి



లెదర్ పార్క్ నిర్మాణం పై అధికారులు స్పందించాలి మేకల రాజా ఎంఆర్పిఎస్ మధిర మండల అధ్యక్షులు మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర మున్సిపాలిటీ పరిధి మడుపల్లిలో నిరుద్యోగ దళిత వర్గాలకు ఉపాధి కల్పించేందుకు ఉమ్మడి రాష్ట్ర హయాంలో ఇరవై మూడేళ్ల కిందట అప్పటి ప్రభుత్వం మధిర మండలం మడుపల్లిలో ప్రతిపాదించిన లెదర్‌పార్క్ నేతల హామీలకే పరిమితమైంది తప్ప లెదర్ పార్కు నిర్మాణం జరగలేదని దళితుల్ని ఇంకా ఎన్నాళ్లు మోసం చేస్తారని ఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షులు మేకల రాజా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.లెదర్ పార్క్ నిర్మాణం కోసం కేటాయించిన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2002లో లెదర్ పార్క్ కు మడుపల్లిలో సర్వేనెంబర్ 701లో 26ఎకరాల స్థలాన్ని అప్పటి ప్రభుత్వం కేటాయించిందని సర్వే అనంతరం 2003లో ప్రభుత్వం లీడ్‌క్యాప్ వారికి ఆ స్థలాన్ని అప్పగిస్తూ అప్పటి కలెక్టర్ అరవింద్‌కుమార్ జీవో జారీ చేశారని తెలిపారు.ఈ పార్కు నిర్మాణం జరిగితే జిల్లా వ్యాప్తంగా చర్మకారులకు ఎంతో ప్రయోజనం కలిగి ఉండేదన్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారిన ఈ పార్కు నిర్మాణంపై శ్రద్ధ చూపట్లేదన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అప్పటి సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ కూడా అమలు కాలేదు అన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కనుక స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దళితులకు ప్రయోజనం చేకూర్చే ఈ లెదర్‌పార్క్ గురించి ఆలోచన చేయాలన్నారు.ఎన్నో ఏళ్లుగా అధికారులు,ప్రజాప్రతినిధుల చూట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా చెప్పుల పరిశ్రమ మాత్రం ఏర్పాటు కాలేదని కనీసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనైనా లెదర్ పార్కు నిర్మాణం చేపట్టాలన్నారు.133 మందితో ఏర్పాటైన సొసైటీ సభ్యుల్లో ఇప్పటికే కొంతమంది మరణించారని వెంటనే లెదర్ పార్క్ నిర్మాణం చేయపట్టాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటికే 26 ఎకరాల భూమిలో కొంత భూమి ఆక్రమణలపాలైనట్లు తెలిపారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆక్రమణలకు గురవుతున్న లెదర్ పార్కు స్థలాన్ని సర్వే చేసి కాపాడాలని అలాగే లెదర్ పార్క్ నిర్మించి ఈ ప్రాంత చర్మకారులకు ఉపాధి కల్పించాలని మేకల రాజా కోరారు.

# అంతర్గం మండల కేంద్రంలో అంబేద్కర్ కు పూలమాల వేసిన -ఎమ్మెల్యే రాజు ఠాగూర్ సతీమణి మనలి



ఠాగూర్పెద్దపల్లి జిల్లా రామగుండం పట్టణం. మన సాక్షి గొంతుక. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో ప్రధాన అంబేద్కర్ చౌక్ వద్ద ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఇండిబెల్లి రవీందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ హాజరై అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వెయ్యటం జరిగింది.ఈ సందర్భంగా మనాలి ఠాగూర్ మాట్లాడుతూ రాజ్యాంగపరంగా కుల, మతాలకతీతంగా ప్రతి పౌరుడు స్వేఛగా జీవిస్తూ వారి హక్కులను పొందడం, అంబేద్కర్ మనకు పెట్టిన భిక్ష అని, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లే బాధ్యత మన ప్రతి ఒక్కరిపై ఉందని అంబేద్కర్ లేకుంటే మనం బ్రిటిష్ వారికి బానిసలుగా ఉండేవారిమని అంబేద్కర్ తోనే మనం బానిస బతుకుల నుండి విముక్తి పొంది విద్య, వైద్య, రాజకీయంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని అంబేద్కర్ మనకు ఇచ్చినటువంటి హక్కులను గుర్తు చేసుకోవడం జరుగుతుందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనలి ఠాగూర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మనాలి ఠాగూర్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఇండిబెల్లి రవికుమార్, రామగుండం మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్,రమేష్, లింగస్వామి, డాక్టర్ రమేష్,అంగోత్ సూరినాయక్, ఇండిబెల్లిరామకృష?(విజయ్),కుర్ర శ్రీనివాస్, గంటసాల నాగరాజు,గిట్ల శంకర్ రెడ్డి, పుదారి సత్తయ్య గౌడ్,గాదె సుధాకర్, భూషి పాక సంతోష్,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కు పూలమాలవేసి నివాళులర్పించిన- జెన్ కో విద్యుత్ శాఖ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెలేఫేర్ అసోసియేషన్, అంబేద్కర్ సంఘం నాయకులు



రామగుండం పట్టణం. మన సాక్షి గొంతుక

అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా- ఆర్ టి ఎస్ బి థర్మల్ పవర్ స్టేషన్ ఎస్ఇ దాసరి శంకరయ్య, సీఐ ప్రవీణ్ కుమార్ పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం పట్టణంలోని ప్రధాన అంబేద్కర్ చౌక్ వద్ద జెన్కో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సి ఎస్టి ఎంప్లాయిస్ వెలేఫేర్ అసోసియేషన్ అండ్ అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు రాజ్యాంగం ద్వారా దేశానికి దిశ దశ పాలన అధికారం తదితర హక్కులు ప్రతి ఒక్కరికి ఓటు హక్కు సాధించి పెట్టారని, అంబేద్కర్ ను కేవలం ఎస్సీ,ఎస్టీ దళితులకు పరిమితం చేయడం సరికాదని, అంబేద్కర్ అంటేనే బడుగు, బలహీన, బహుజన, ఓసి,బిసి లు కూడా అంబేద్కర్ చేసినటువంటి సేవలను, రాజ్యాంగం ద్వారా మనకు ఇచ్చినటువంటి హక్కులను వినియోగించుకుంటూ, అంబేద్కర్ ను స్మరించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ప్రధాన కార్యదర్శి జాగటి శ్రీకాంత్ కుమార్, అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మామిడి మల్లేష్, డి. శ్రీనివాస్, ఉప్పుల్ రావు బుర్రి శ్రీనివాస్, ఫంగ.శంకర్, ట్రాన్స్కో నాయకులు వద్దేపల్లి సురేష్,అంబేద్కర్ సంఘ నాయకులు మానుమండ్ల రమేష్,స్వామి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్ ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి నాయకులు కుక్క గంగ ప్రసాద్, అల్లి గణేష్, కాలువల మహేందర్,ఓసి యూనియన్ నాయకులు టి కృష?మూర్తి, అంబేద్కర్ సంఘాల నాయకులు, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ చేసిన సంక్షేమాన్ని తెలంగాణ ప్రజలు మరచిపోరు హరీష్ రావు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక డిసెంబర్ 6 హైదరాబాద్ గత ముఖ్యమంత్రి తెలంగాణ జాతిపిత బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ తెలంగాణ రాష్ట్రానికి చేసిన సంక్షేమాన్ని ప్రజలు మరిచిపోరని హరీష్ రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్దాల ప్రచారంతో వాస్తవాలు మరుగున పడిపోవని ఆయన అన్నారు. రెండు సంవత్సరాలుగా బిఆర్ఎస్ కెసిఆర్ పై ఏడవడం తప్ప రేవంత్ రెడ్డి చేసింది ఏమీ లేదని ఆయన దుయ్యబట్టారు. అనాలోచిత నిర?యాలతో ఎస్ఎల్ బి సి టన్నెల్లో ఎనిమిది మంది ప్రాణాలు బలికోన్నారని కృషా? నీళ్లను ఆంధ్రప్రదేశ్ కు అక్రమంగా తరలించూకుపోతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆయన ఎద్దేవ చేశారు. డిపిఆర్ లు రూపొందిస్తున్న పట్టించుకోవడంలేదని ఫుట్ బాల్ ఆటపై ఉన్న శ్రద్ధ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలనపై లేకపోవడం సిగ్గుచేటు అని హరీష్ రావు ధ్వజమెత్తారు.

## కలెక్టర్ కార్యాలయ కార్యనిర్వహణాధికారి ప్రకాశ్ కు పూల గుచ్ఛం అందించి శాలువా కప్పి అభినందనలు

# తెలిపిన నాయకులు.



గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుకపెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం కు కార్యనిర్వహణాధికారి గా బండి ప్రకాష్ ను నియమించిన సందర్భంగా శనివారం కలెక్టరేట్ లో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, రామగుండం నగర సమితి ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ లు పూల గుచ్ఛం అందించి, శాలువా కప్పి అభినందనలు తెలిపారు. జిల్లాలోని రెవెన్యూ డిపార్ట్మెంట్ లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నుంచి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా అంచెలంచెలుగా ఎదిగి జిల్లా కలెక్టర్ కార్యాలయం కు కార్యనిర్వహణాధికారి గా బాధ్యతలు స్వీకరించిన ప్రకాశ్ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.

# శంకర్‌పల్లి మండల పరిధిలో బరిలో 64 మంది సర్పంచ్ అభ్యర్థులు.. ఇద్దరు ఏకగ్రీవం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ డిసెంబర్ 06: శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా శంకర్‌పల్లి మండల పరిధిలో బరిలో 64 మంది సర్పంచ్ అభ్యర్థులు ఉన్నారు. పర్వేద, కొత్తపల్లి ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవం అయ్యారని ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని ఎనిమిది క్లస్టర్లలోని మోకిలలో సిహెచ్ శేఖర్, ఎం అనిల్, ఎల్ నరసింహులు, ఏం ప్రహ్లాద్ లు బరిలో నిలవగా.. కొండకల్ నుండిఎరుకల లక్ష్మణ్, ఎరుకల శేఖర్, బాబులు ఉన్నారు. మోకిల తండా లో వర్త్య లలిత, వర్త్య శాంతమ్మ ఉన్నారు.శేరిగూడెం నుండి చీర మౌనిక,బి నివేదిత, గంగాభవాని నిలిచారు. టంగుటూరులో బద్దం హరిత క ృషా?రెడ్డి, మదనపల్లి లావణ్య రామ్ రెడ్డిలు ఉన్నారు. ప్రొద్దుటూరులో నక్క సుమిత్ర, బండ లక్ష్మి, మందమూల అనురాధలు నిలిచారు. పిల్లిగుండ్లలో ధరణి పద్మ, పి స్వాతిలు బరిలో ఉన్నారు. మహాలింగాపురంలోకాడిగారి రాజశేఖర్ రెడ్డి, మాచన్నగారి రాఘవేందర్ రెడ్డి, చేకూర్త క ృషా?రెడ్డి, సాయికుమార్ లు బరిలో నిలవగా, గాజులగూడ నుంచి పెద్దోళ్ల అనూష, సమనోళ్ల అనిత, ఎల్లకొండ నర్సింలు ఉన్నారు.మహారాజ్ పేట్ లో బద్రి శ్రావ్య వడ్ల సుజాతలు ఉన్నారు. ఇరుక్కుంటతండా నుండి పాత్లోత్ లక్ష్మణ్, పాత్లోత్ శంకర్ బరిలో ఉన్నారు. గోపులారం నుండి కుంటి భీమేష్, చీమల సురేందర్, చీర సాయికుమార్, తంగేడిపల్లి రవీందర్ రెడ్డి, పొడువు నాగమణి బరిలో నిలిచారు. దొంతాన్ పల్లిలో అబ్దుల్ అజీజ్ మహమ్మద్, గడుసు అశోక్, గడుసు సుధాకర్,బర్మ రాజు, బాసుపల్లి అశోక్ లు ఉన్నారు. మాసానిగూడెంలో బద్రి అర్చన, సంజీ మనీలా బరిలో ఉన్నారు. రావులపల్లి కలాన్ లో జోగు అమ ృత, ఇంద్రేశం యామిని, వారణాసి సువర? ఉన్నారు. అలంఖాన్ గూడలో ఎల్లకొండ వెంకటయ్య, కొత్తపల్లి కుమార్, కందూరి మాధవి, దమ్మన్నగారి రాజిరెడ్డి బరిలో నిలవగా, లక్ష్మారెడ్డిగూడలో నారెగూడెం దివ్య, దండు లలిత సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో ఉన్నారని చెప్పారు.ఎన్నికల బరిలో నిలబడే అభ్యర్థులు నిబంధనలకు లోబడి ఖర్చు చేయాలి. జనాభా ప్రాతిపదికన ఎన్నికల సంఘం ఖర్చులు నిర?యించింది. ఎన్నికల్లో ఇష్టం వచ్చినట్లు డబ్బులు ఖర్చు చేయడానికి వీలు లేదు. ఎప్పటికప్పుడు లెక్కలు చూపించాలన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి

## ఆ మహనీయుడికి ఘన నివాళులు

పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుకతెలంగాణ స్వరాష్ట్రంసాధించుకోవడానికిరాజ్యాంగంలోబాబాసాహెబ్‌చొరవతోఏర్పాటు ంచేసినఆర్టికల్3ఎంతగానోదోహదపడిందిఅణగారిన వర్గాల అభ్యున్నతికి



అంబేద్కర్ గారు చూపిన బాటలోనే తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలన సాగింది. హైదరాబాద్ నగరం నడిబొడ్డున 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా.నూతన తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి కేసీఆర్ వారికి సమున్నత గౌరవం కల్పించారుబాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగావారి ఆశయాల సాధనకు పునరంకితమవుదాం. శనివారం డాక్టర్ . బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసిన మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ స్వామి పూల మాల వేయడం జరిగింది

# మొగిలిగిద్దలో ఘాటైన ప్రచారం

## నా మద్దతుదారులను గెలిపించండివీర్లపల్లి శంకర్



షాద్‌నగర్ (మన సాక్షి గొంతుక) :"దత్తపుత్రుడు అంటూ వచ్చాడు% కానీ మీ గ్రామం వైపు కూడా చూడలేదు.మీ సమస్యలు ఎవరు వినలేదు%ా% కానీ నేను వచ్చాకే పరిస్థితి మారింది. మీ గ్రామానికి ముఖ్యమంత్రిని కూడా తెచ్చాను. ఇంకా పెద్ద మార్పులు తీసుకురాబోతున్నాను" అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మొగిలిగిద్దలో జరిగిన ప్రచార సభలో ఓటర్లకు హామీ ఇచ్చారు.ఫరూక్‌నగర్ మండలం మొగిలిగిద్దలో కాంగ్రెస్ మద్దతుదారుడు అంబటి రాజుకు మద్దతుగా



శంకర్ ప్రచారాన్ని వేడెక్కించారు. గ్రామంలో ఉన్న సమస్యలు, పాఠశాల దుస్థితి గురించి ప్రజలు చెప్పగానే తక్షణమే మంత్రులతో, ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కారాలు ప్రారంభం చేసిన సంగతి గుర్తుచేశారు. గ్రామ పాఠశాల అభివ ృద్ధి సహా గ్రామ ప్రగతికి సంబంధిత శాఖలు నిధులు కేటాయించిన విషయం ప్రజలకు వివరించారు.షాప్‌లు, ప్రధాన రహదారులపైన తిరుగుతూ అంబటి రాజును గెలిపించాలని శంకర్ విజ్ఞప్తి చేశారు. "గ్రామానికి నిజాయితీగా పనిచేసే రాజు గెలిస్తే%ా% మొగిలిగిద్ద అభివ ృద్ధిని నా బాధ్యతగా తీసుకుంటాను" అని భరోసా ఇచ్చారు.తరువాత ఆయన ఎల్లంపల్లి, రంగంపల్లి, కందివనం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో నేతలు మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, క ృషా?రెడ్డి, చల్లా శ్రీకాంత్ రెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, ఎండి ఇబ్రహీం, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.కేశంపేట మండలంలోని ఇప్పలపల్లి, పోమాలపల్లి, కాకునూరు గ్రామాల్లో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్యే శంకర్ ఆకట్టుకునేలా ప్రచారం నిర్వహించారు.ఇప్పలపల్లిలో స్వప్న, పోమాలపల్లిలో మంజుల%--%రమేష్, కాకునూరులో లింగం అభ్యర్థుల కోసం గట్టిగా ప్రచారం చేసి, "ఇద్దరూ గెలిస్తే సంక్షేమ%--%అభివ ృద్ధి కార్యక్రమాలతో గ్రామాలను ప్రగతి పథంలోకి తీసుకురావడం ఖాయం" అని ఆయన భరోసా ఇచ్చారు.ఈ పర్యటనలో మాజీ జెడ్పిటిసి విశాల, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మహ్మద్ అలీ ఖాన్ బాబర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, సీనియర్ నాయకులు చెల్లి తిరుపతి రెడ్డి, మైనార్టీ నేత ఇబ్రహీం, శ్రావణ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

స్టేషన్ ఘన్‌పూర్/ చిల్పూరు, డిసెంబర్ 06, (మనసాక్షి గొంతుక):మల్కాపూర్ గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇవ్వండి అభివ ృద్ధి చేసి చూపిస్తానని గ్రామ కాంగ్రెస్ రెబల్ సర్పంచ్ అభ్యర్థి కేశిరెడ్డి భవ్య లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం చిల్పూరు మండలంలోని మల్కాపూర్ గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ తమకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల సాధనకు క ృషి చేస్తానని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా, సాగు, త్రాగు నీరు, సిసి రోడ్ల నిర్మాణం, వీది దీపాలు, పారిశుధ్య పనులు చేపడుతానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మానవాళికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆరాధ్య దేవుడు

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన రిటైర్డ్ ఎంఈఓ జిహెచ్ఎం పోచం బావి మహేందర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ, సంపన్న కులాల ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. శనివారం 69వ వర్ధంతి సందర్భంగా ఆయనకు పాదాభివందనం చేశారు. భారత రాజ్యాంగం మానవ హక్కులు, బాధ్యతలు, పరిపాలన, చట్టాలు, కోర్టులు, ప్రజాస్వామ్యం, పార్లమెంటు, శాసనసభ, గ్రామపంచాయతీ, పౌరులు, హక్కులు, విధులు, రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్లు, రాయబారులు వంటి పదవులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం నుండే ఆవిర్భవించాయని, మన పరిపాలన బ్రిటిష్ వారి నుండి భారత స్వతంత్ర అనంతరం ప్రజాస్వామ్య దేశంలో పరిపాలన కొనసాగుతున్నదని, రాజుల కాలం పోయిన రాజ్యాలు పోయినా ప్రజాస్వామ్యం మారలేదని ఆయన అన్నారు.



# ఒక్క ఛాన్స్ ఇవ్వండి..
# మార్పు చేసి చూపిస్తా
## ఉంగరం గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించండి



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** ఒక్క ఛాన్స్ ఇవ్వండి.. మార్పు చేసి చూపిస్తాను.. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తాను. డిసెంబర్ 14న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి.. అవకాశం కల్పించాలని ప్రజలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జరిపోతుల అంజయ్య కోరారు. వారు మాట్లాడుతూ సర్పంచ్ గా గెలిపించి ప్రజాసేవ చేసే భాగ్యం కల్పించాలని ఓటర్లను కోరుకున్నారు. అవకాశం ఇస్తే గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధిపై పలు హామీలను వెల్లడించారు. గ్రామంలోని సీసీ రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపడతానన్నారు. గ్రామంలో హైమాక్స్ లైట్లు ఏర్పాటు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం కోసం కృషి చేస్తానన్నారు.కాలనీల్లోఅండర్డ్రైనేజ్లఏర్పాటుకుచర్యలుతీసుకుంటానన్నారు.యువతలోని క్రీడా ప్రతిభను వెలికి తీయడం కోసం కృషి చేస్తానన్నారు. వృద్ధులు, దివ్యాంగులు అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా వ్యవస్థను బలోపేతం చేస్తానన్నారు. మొత్తంగా గ్రామ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ గ్రామానికి సమర్థవంతమైన పరిపాలన అందించడమే తన లక్ష్యమని ప్రజలు ఆశీర్వదించి సర్పంచిగా గెలిపించాలని వేడుకున్నారు.

# మమ్మల్ని గెలిపిస్తే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా...



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేస్తున్నట్లు ఒగ్గు కవిత రాజు అన్నారు. బచ్చన్నపేట మండలం, లింగంపల్లి గ్రామ సర్పంచి అభ్యర్థి గా పోటీ చేస్తున్న వారికి ఉంగరం గుర్తు రావడంతో ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతు ప్రజాసేవ చేయాలన్న ఉద్దేశంతో సర్పంచిగా పోటీ చేయడం జరుగుతుందన్నారు. తమను భారీ మెజార్టీతో గెలిపిస్తే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని చెప్పారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్నా తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మీ ఇంటి ఆడబిడ్డగా తమను ఆశీర్వదించాలని కోరారు. ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించాలని, అభివృద్ధికి నాంది పలకాలని కోరారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వందే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు.

# గోపాల్ నగర్ ను అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వండి...



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలంలోని, గోపాల్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పుర్మ భార్గవి దయాకర్ రెడ్డి ఒక్కసారి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానంటూ అన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ తమకు వచ్చిన కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. విద్యావంతురాలిగా గ్రామ సమస్యల పట్ల అవగాహన ఉందని సర్పంచ్ గా తనను గెలిపిస్తే ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, గ్రామంలో మురికి కాల్వల, సీసీ రోడ్ల నిర్మాణాలను పూర్తి చేసి గోపాల్ నగర్ గ్రామాన్ని అభివృద్ధిపథంలోముందుంచుతానని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించాలని అభివృద్ధికి నాంది పలకాలని, కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు.

# ప్రతిక్షణం మీకోసం పనిచేస్తా..



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** ప్రజల ఆశీర్వాదంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి అభివృద్ధి పనులు చేస్తామని, పేరబోయిన కళ్యాణి పరుశు రాములు అన్నారు. డిసెంబర్ 14న జరిగే ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటేయాలని, ప్రతి క్షణం తమ సొంత ఇంటి ఆడబిడ్డల అండగా ఉంటానని పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పించాలని, ప్రతిక్షణం ఊరికి అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఊరిలో ఏ సమస్య వచ్చినా సొంత ఇంటి ఆడబిడ్డలా, సైనికురాలిగా ముందుంటానని ఆమె ప్రతిజ్ఞ చేశారు. తమకు వచ్చిన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించి ఆశీర్వదించాలని వేడుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు







**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** వివిధ పార్టీలకు చెందిన సుమారు 30 మంది నాయకులు బచ్చన్నపేట టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందరరేగా ఐదో వార్డు అభ్యర్థిగా మంచాల వినయ్, ఏడవ వార్డు అభ్యర్థిగా బోదాసు నర్సింహులకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఈ సందరరేగా బోదాసు పెద్ద లక్ష్మయ్య, బోదాసు చిన్న లక్ష్మయ్య, శివరాత్రి నవీన్, దండువుల నర్సింలు, బోదాసు మల్లేశం, భోదాసు వెంకటేష్, దండుగుల ఆనంద్, శివరాత్రి సూరి, శివరాత్రి మధు, పరశురాములు, దండగల స్వామి ,శివరాత్రి బిక్షపతి, కుంచపు నరేష్ ,శివరాత్రి మహేష్ ,శివరాత్రి రాజు బాలరాజు చిన్న వెంకటేష్, రాజు, వెంకటేష్ ,కనకరాజు, పెద్దమల్లేశం, మల్లేశం, కనకయ్య, మహేష్ ,పార్టీ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లగొని బాలకిషన్ గౌడ్, నర్రా మహేందర్ రెడ్డి, బొడిగం వెంకటరెడ్డి ,ఎండి గౌస్, కురాకుల రవి ,మినీలాపురం సిద్దులు, కూరెళ్ళ వెంకటరెడ్డి, టౌన్ జనరల్ సెక్రెటరీ కర్రె నరేష్, పెద్ది శెట్టి మోహన్ రెడ్డి, కర్రె శీను, గంధ మల్ల సంగేశ్వర్, గంధ మల్ల ప్రవీణ్ గంధమల జంపయ్య, దిడిగా రమేష్, సూత్రపు రామకృష?, అలవాల శివయ్య ,పెద్ద శ్రీను, సందెల రాములు, దాచేపల్లి రాజయ్య, మోహన్ రెడ్డి, గుంటుపల్లి హరి రాములు, వేముల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ
# పి ఆర్ ఓ రవి రాజా

**గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుక**గోదావరిఖని. అయ్యప్ప స్వామి దేవాలయం. రవి రాజా దంపతులను సన్మానించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మడి కుమారస్వామి ఆలయ గురు స్వామి హనుమంతరావు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చల్లా రవీందర్ రెడ్డి పి ఆర్ ఓ జనగామ తిరుపతి మీడియా ఇంచార్జ్ వడ్డేపల్లి దినేష్ పరసరామస్వామి కొమరవెల్లి రాకేష్ చల్లా మణికంఠ రెడ్డి రాజు తో పాటు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : కడియం శ్రీహరి




**స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 06, (మనసాక్షి గొంతుక):**ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం చిల్పూర్ మండలంలోని



మల్కాపూర్, లింగంపల్లి, శ్రీపతిపల్లి, కొండాపూర్, వెంకటాద్రిపేట గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, సమస్యలు పరిష్కారం కావాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మల్కాపూర్ లావణ్య మల్లారెడ్డి, లింగంపల్లి బండి స్వప్న, శ్రీపతిపల్లి రంగు రమేష్, కొండాపూర్ బానోత్ కిమాన్, వెంకటాద్రిపేట దేవి మంజుల అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని కొనియాడారు. సన్నాలకు 500రూపాయల బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు, సిసి రోడ్లు నిర్మాణ పనులు, గ్రామానికి గోదావరి జలాలు రావాలన్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శంకర్‌పల్లిలో ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆపాలని సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జీఎంకు ప్రయాణికుల వినతి



Date:19/07/2024

Ref No : 003/24

TO,

THE GNERAL MANAGER,
CENTRAL RAILWAY,
CSTM MUMBAI

Respected sir,

Sub:-Requesting To Restart early morning 6 am train no 11307/11308 Kalaburagi to Hyderabad Intercity Express

As I am Vijendra Verma social worker drawing few lines in public interest requesting to restart (1)Train No 11307/11308 kalaburagi to hyderabad intercity express , (2) Solapur – Guntakal Passenger (71301/71302) and (3) Falakanama – Kalaburagi (57659/57660) public essential requirement public essential demand lot of students, businessman, Patients, job holders travel by Kalaburagi, Shahabad, Wadi, Tandur, Vikrabad, this train is lifeline to all stations Since so many years.

Therefore you are requested to restart the above said all trains as early as possible and this area people are graceful to you their lifelong .

Thanking you.

Thanks & Regards
(Social worker)
Vijendra verma
Mobile No : 8830844329

Dy Station Manager / Shahabad

19/07/2024 12:58

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):** శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ లో ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆపాలని సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జీఎంకు శనివారం పట్టణ, మండలానికి చెందిన ప్రయాణికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 17030 బీజాపూర్, 17319 – 20 హుబ్లీ ఎక్స్ ప్రెస్ రైళ్లను ఆపాలని కోరినట్టు తెలిపారు. రైల్వే అధికారులు రైళ్లను ఆపే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నట్టు చెప్పారు. కార్యక్రమంలో రమేష్, భరద్వాజ్, శ్రీకాంత్, ప్రభాకర్ రెడ్డి, జయాకర్, కుమార్, మల్లేష్ ఉన్నారు.